14.11.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి:69 సంచిక:46 విడిప్రతి రూ.2.00లు Phone: 327... Regd. No. HNL 18

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి



VIMAL ఓన్లీ విమల్
మిల్స్ షోరూం
గాంధీబొమ్మ సెంటర్
ట్రంకురోడ్డు, నెల్లూరు
ఫోన్: 320257
సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్, డ్రెస్ మెటీరియల్స్

# జైలరే ఖైదీల హంతకుడు!

## నీచమైన అవినీతి కక్కుర్తితో పురుగుల అన్నం పెట్టి, కాలుష్యం పెంచి ఖైదీలను అన్యాయంగా చంపారు!

నెల్లూరు జిల్లా జైలు ఖైదీల పాలిట నరక కూపంగా మారిపోయింది. చచ్చిన తర్వాత యముడు ఏ బాధలు పెడతాడో వినడం తప్ప, అనుభవించి ఎరుగము మనం; కాని, జిల్లా జైలు బ్రతికుండగానే తన ఖైదీలకు నరకం చవి చూపిస్తున్నది; చిత్రహింసలు పెట్టి మరీ చంపుతున్నది. అవినీతితో, లంచాల కక్కుర్తితో మానవత్వం మరచిన జైలు సిబ్బంది, అధికారులు కలిసి ఖైదీలను అన్యాయంగా, అకారణంగా, అతి దారుణంగా హతమారుస్తున్నారు. గత ఏడాది కాలంగా ఈ జైలులో 13 మంది ఖైదీలు మరణించారు. ఒక్కవారంలో ఐదు శవాలు లేచాయక్కడ నుంచి; అవి సహజ మరణాలు కాదు - జైలు సిబ్బంది చేసిన హత్యలు; వారి పాపాలకు ప్రతిరూపాలు. జైలుకు వచ్చేటప్పుడే రోగాలతో వస్తున్నారని, జైలులో చాలినంత వసతులు లేనందు వల్ల ఈ దుస్థితి అని జైలరు చెప్తున్న మాటలు పచ్చి అబద్ధాలు. తమ తప్పులు కప్పి పుచ్చుకోడానికి ఆయన చేస్తున్న విఫల ప్రయత్నమది.

**హత్యా నేరం క్రింద కేసులు పెట్టి, జైలు సిబ్బంది నంతటినీ ప్రాసిక్యూట్ చేయడం అవసరం!**

జైలులో ఖైదీల చావుకు ముమ్మాటికీ అక్కడి అధ్వాన్న పరిస్థితే కారణమనడం నిజం. గత వారంలో వరుసగా జరిగిన ఐదుగురు ఖైదీల చావు తీరు పరిశీలిస్తే ఇది అర్థమౌతుంది. కాళ్లు, చేతులు, ముఖం వాచిపోయి, ఆస్పత్రికి తెచ్చే లోపలే ప్రాణం కోల్పోతున్నారు వారు. వైరల్ కార్డియో మయోపతి అనే విషవ్యాధి లక్షణాలట అవి. కలుషిత వాతావరణం; నీరు, ఆహార కల్మషాల ద్వారా ఈ వ్యాధి వ్యాపించే అవకాశం వుంది. అక్కడ



తలుపులు కూడా సక్రమంగా లేక, శుభ్రం చేయక గబ్బుకొట్టే లెట్రిన్లు; వాటి ప్రక్కనే మంచినీళ్ల బావి. ఈ లెట్రిన్ల నుంచి వచ్చే మురుగు బావిలో చేరి నీరు కలుషితమైపోయింది



లెట్రిన్‌లోకి వెళ్లి, ఆ గబ్బుకు వూపిరాడకనో ఏమో అందులోనే పడి మరణించిన జైలు ఖైదీ మృతదేహం. జైలుకు వచ్చిన మంత్రుల సమక్షంలోనే జరిగిందీ ఘోరం!

## జైలు జీవితం ప్రత్యక్ష నరకం- ఆస్పత్రిలో చికిత్స మరీ ఘోరశిక్ష!

జరిగింది, జరుగుతుండేదీ అదే! జైలులోకి ఒకసారి వెళ్లి చూస్తే - అది మనుషులు నివసించే ప్రదేశంగా కన్పించడం లేదు. పందులు పొర్లాడే మురికి కూపంగా గోచరిస్తుంది. పరిశుభ్రత అన్న పదం జైలు పరిసరాలలో ఎక్కడా కన్పించడం లేదు. బాత్‌రూంలు, లావటరీలు కంపు కొడుతున్నాయి. సరైన నీటి వసతి లేక పోవడం; ఒక్కొక్క లావటరిని కనీసం 30 మంది సగటున వాడవలసి రావడంతో లోపలంతా దుర్గంధం. వాటి చుట్టు మురుగు పేరుకొని పోయివుంది. ఆ ఖైదీలు దాన్నెట్లా భరిస్తున్నారో పరమాత్ముడికెరుక గాని - కొత్త వాళ్లు లోపల తొంగి చూస్తే మాత్రం నిన్న తిన్నది కూడా కడుపులో నుంచి తోసుకొని బయటకు వచ్చేస్తుంది - వాంతి రూపంలో!

కొరవ 7 పేజీలో

# కడపలో కాంగ్రెస్ నేతల లేకితనం బయటపడింది!

కడపలో జరిగిన విద్రోహదినం సభలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన ప్రసంగాల్లో వినిపించిన "అధికార బాణీ" అనేక విమర్శలకు గురవుతోంది. అలాలేదు... చూలా లేదు అన్న సామెతలాగా రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అధికారం దక్కకుండానే 'ఫలానా' వారు ముఖ్యమంత్రి కావాలి, ఫలానా ప్రాంతానికి చెందిన వారే ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని కొందరు సీనియర్ కాంగ్రెస్ నేతలు చేసిన ప్రసంగాల్లోని బాణీ అపస్వరాలు పలికే ప్రమాదం వుంది. కడప సభ నిస్సందేహంగా విజయవంతమైంది. ఎండను కూడా లెక్కచేయకుండా ఉదయం నుండి సాయంత్రం వరకు రిలే నిరాహార దీక్షలో పాల్గొని 'సీమ'కు జరుగుతున్న అన్యాయం పట్ల తమ నిరసన వ్యక్తం చేశారు. ... రాజకీయ పరిణామాలకు కడప నిరసన ఒక సూచిక కూడా కావచ్చు. అందుకే అధికార పీఠానికి అప్పుడే పణుకు

**సమీపంలో ఎన్నికలు జరగబోవడం లేదు; జరిగినా కాంగ్రెస్ గెలుస్తుందన్న గ్యారంటీ ఏదీ కన్పించడం లేదు; అప్పుడే ఎవరు ముఖ్యమంత్రి అన్న పోట్లాటకు సిగ్గెట్లా లేదు వీరికి?**

ప్రారంభమైంది. ముఖ్యమంత్రి పందేరాలు నాయకులు సైతం తమ ... గురించి వ్యూహరచన చేసుకునే పరిస్థితి కల్పించింది కడప సభ.

నెల్లూరు సభ చుట్టిన శ్రీకారం కడప సభతో ఒక ఆకారానికి వచ్చింది. జనం ఇంకా కాంగ్రెస్ వెంటే వున్నారు. కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారని కడప సభ మరో మారు రుజువు చేసింది. అయితే జనం 'కాంగ్రెస్' ను మాత్రమే కోరుకుంటున్నారే తప్ప, ఫలానా నాయకుడ్ని కానీ, ఫలానా ప్రాంతం వారిని కానీ ముఖ్యమంత్రిగా చూడాలని అనుకోవటం లేదన్న నగ్న సత్యాన్ని కాంగ్రెస్ నాయకులు విస్మరిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డి గారు నెల్లూరు సభకు గైర్హాజరై కడప సభకు హాజరై 'సీమ' పట్ల తన అభిమానాన్ని చాటుకున్నారు. అంత వరకూ బాగానే వుంది కానీ రాయలసీమ ప్రాంతానికి ... విస్తుండగా, భవిష్యత్తులో 'సీమ' నాయకుడు రాష్ట్రనేత కావాలనడం ముఖ్యమంత్రి' అని ప్రకటించడం జనానికి అంతగా రుచించడం లేదు. ఒకప్రక్క ప్రత్యేక తెలంగాణా గాలి

**రాయలసీమకు ముఖ్యమంత్రిత్వం ఇవ్వాలన్న కోట్ల వారి కోరిక అసలు అంతరార్థం ఆయన కుమారుడికి అవకాశం ఇవ్వడమట!**

ఈసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా 'తాను' మాత్రం ముఖ్యమంత్రి రేసులో ఉండ బోవటం లేదని ప్రకటించి కోట్లవారు కాంగ్రెస్ పార్టీకి మంచి చేశారు. కోట్లవారు అన్నమాటను నిలబెట్టు కోవాలనే జనం కోరుతున్నారు. రాయలసీమ నుంచి యువకుడు ముఖ్యమంత్రి కావాలనటం వెనుక డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేరు స్ఫురిస్తున్నా, కోట్ల వారి అంతరంగంలో తన కొడుకు సూర్యప్రకాష్ రెడ్డి పేరు కూడా లేకపోలేదని ఆయన అనుచరగణం అంటోంది. అదే నిజమైతే కాంగ్రెస్ పార్టీకి మళ్లీ గడ్డు రోజులు ఖాయం.

మరో మాజీ ముఖ్యమంత్రి భవనం వెంకట్రామ్ భావి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి అని

# నెల్లూరు మాగాణులను అకారణంగా ఎండ గడ్తున్నారు!

నెల్లూరు జిల్లా పంటల సౌభాగ్యానికి పెన్న డెల్టా సంకేతం; పెన్న డెల్టాలో నెల్లూరు, సర్వేపల్లి రిజర్వాయర్‌ల ఆయకట్టు కీలకం. వందేళ్లకు పైనుంచి సర్ ఆర్థర్ కాటన్ పుణ్యాన; అంతకు క్రితమెప్పుడో శ్రీ కృష్ణదేవరాయలు ధర్మాన పెన్నకు దక్షిణం వుండే డెల్టాలో దాదాపు 50 వేల ఎకరాల మాగాణి సుభిక్షంగా పండుతున్నది. ఏటికి నీళ్లు వస్తే చాలు - ఈ ఆయకట్టులో పైర్లకు ప్రాణం వచ్చినట్లే.

అబ్బ పుణ్యాన బావి త్రవ్వితే, కొడుకు పుణ్యాన పూడదోసినట్లు ఎప్పుడో తాతల కాలం నాటి నుంచి నెల్లూరు డెల్టా రైతాంగం అనుభవిస్తుండిన ఈ సుఖాన్ని ఇప్పటి పిడబ్ల్యుడి ఇంజనీర్లు, రాజకీయ వాదులు కలిసి సర్వనాశనం చేసేస్తున్నారు.

నెల్లూరు, సర్వేపల్లి రిజర్వాయర్లు; కృష్ణాపట్నం, వల్లూరు, సర్వేపల్లి, జాఫర్ సాహెబ్ కాలువల క్రింద వుండే మొత్తం ఆయకట్టులో ఇప్పుడు పైర్లు పండించడం అసాధ్యంగా మారి పోయింది. గత యాభై ఏళ్లలో ఎప్పుడూ జరగని రీతిలో ఈ రైతు జీవనాడులను ధ్వంసం చేస్తున్నారు ఇంజనీర్లు.

ఈ కాలువలన్నిటిలోనూ ఇసుక మేట వేసేసింది. కృష్ణాపట్నం కాలువకైతే దారి పొడవునా గండ్లు పడిపోయాయి. అన్ని కాలువలలో గుర్రపు డెక్కాకు బలిసి పోయివుంది. అదిప్రవాహంలో కొట్టుక పోయి తూములకు అడ్డంపడి, దిగువకు నీరు పారడం లేదు. ఎగువన కాలువలు పొంగి పొర్లుతున్నాయి. చెరువు నుంచి నీరు విడుదల కావడం లేదు.

పదేళ్ల క్రితం నెల్లూరు మునిసిపాలిటి అధికార్ల వత్తిడితో పిడబ్ల్యుడి ఇంజనీర్లు చేసిన ఒక చిన్న తప్పిదం జాఫర్ సాహెబ్ కాలువను సమస్యల్లోకి నెట్టింది. పెన్న ఆనకట్టలో కనీస స్థాయి నీరు నిల్వ వుంచి, తమ మంచి నీటి బావులు కాపాడు కోవడానికి పెన్న ముఖద్వారం వద్దనే జాఫర్ సాహెబ్ కాలువ తూముల అడుగు మట్టం రెండు అడుగుల మేర పెంచికట్టారు. దాని కనుగుణంగా ఆనకట్ట ఎత్తు పెంచకపోవడంతో నీళ్లు ఎగదన్ని ఆనకట్టపై నుండే చెక్కలు వాలిపోతున్నాయి. దానితో సోమశిల రిజర్వాయర్ నుంచి నీరు వదలినప్పుడల్లా, అది వృధాగా సముద్రానికి పోతున్నది. గత సంవత్సరం రైతులు గలభా చేయడంతో చెక్కలుపడి పోకుండా ఇసుక బస్తాలు పేర్చి నిలబెట్టారు. ఈసారి అది జరగ లేదు. ఈ నిర్లక్ష్యం, కాలువల అధ్వాన్న పరిస్థితుల వల్ల సర్వేపల్లి రిజర్వాయర్ క్రింద 40 శాతం వరకు ఎడగారు పైరు మలమల మాడిపోయింది. ఇప్పుడూ అదే జరుగుతుందనే భయంతో రైతులు నార్లు పోయడానికే జంకుతున్నారు. విశాఖ కార్తె వెళ్లిపోతున్నా రిజర్వాయర్ నిండలేదు. రైతుల్లో ఆందోళన పెరిగి పోతున్నది.

> **అధికార్ల అవినీతి, నేతల నిర్లక్ష్యంతో సర్వేపల్లి, నెల్లూరు చెరువులు, కాలువల ఆయకట్టు క్రింద పైర్లు మాడి పోతున్నాయి!**

సుక్షేత్రమైన మాగాణులను ఇట్లా ఎండగట్టడం అన్యాయం. ఇది అటు ఇంజనీర్లు, ఇటు ఎమ్మెల్యేల వంటి నేతల అసమర్థత, నిర్లక్ష్యం ఫలితం. దీన్ని చక్కదిద్దు కోకుంటే రైతు భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. నెల్లూరు డెల్టా నాన్ డెల్టాగా మారిపోతుంది.

అధికార్లను, నేతలను నిందిస్తూ గ్రామాలలో పొద్దు పుచ్చడం కంటె, ఆయకట్టు రైతాంగమంతా ఏకమై ఈ అన్యాయానికి నిరసనగా ఉద్యమించాలని గుడ్లూరువారిపాళెం అభ్యుదయరైతు, రైతు పెద్ద శ్రీ ఈపూరు వెంకురెడ్డి కోరుతున్నారు. ఆయన కోరికే ఈ సమస్యకు సరైన మందు. పోరాటంతో తప్ప రైతుల పొలాలకు నీళ్లు పారవు.



లాయర్ వారపత్రిక వ్యవస్థాపకుడు తుంగా రాజగోపాలరెడ్డి జయంతి సభలో నాటిక ప్రదర్శించిన కళాకారులు - ఎస్. మురళి మోహన్‌రావు, దోర్నాల హరిబాబు, వి. లక్ష్మికాంత్, కె. సతీష్, వి. మోహన్‌లను సత్కరిస్తున్న ఎస్‌పి. బాలసుబ్రమణ్యం, వెనుక లాయర్ నిర్వాహకుడు ప్రభాతిరెడ్డి.

## జిల్లా వార్తలు

### వాగులో పడి యువకుని మరణం

తోటపల్లి గూడూరు మండలం కొత్తూరు గమళపాళెంకు చెందిన మన్నెం చంద్రశేఖర్ (20) వాగులో స్నానానికి దిగి దుర్మరణం పాలయ్యారు. అయ్యప్పమాల ధరించిన చంద్రశేఖర్ వాగు లోతు తెలుసుకోకుండా దిగడం వల్ల ఈ ప్రమాదం సంభవించింది.

### ముంపువాసులపై విషపుదోమల దాడి

కండ్లేరు ముంపు గ్రామాలైన గుండవోలు, నెల్లెపల్లి, రేగడపల్లి, ఓబురాయపల్లి, లింగపాళెం, తానంచర్ల గ్రామస్తులు తమ ఇళ్లకు నష్టపరిహారం చెల్లించక పోవడంతో ఇంకా ఖాళీ చేయలేదు. ఈ గ్రామాల్లోనే కాపుర ముంటున్నారు. ఇటీవల సోమశిల నుండి కండ్లేటికి నీరు విడుదల చేశారు. నీళ్లు నిలబడి ఉండడంతో విషపు దోమలు స్థిర నివాసం ఏర్పర్చు కొన్నాయి. రాత్రి పూట ఈ గ్రామాలపై అవి దాడి చేస్తున్నాయి. ఫ్యాన్, టార్టాయిస్, జెట్ బిళ్లలకు ఈ దోమలు భయపడడం లేదు. ఇవి కుట్టడం వల్ల గ్రామస్తులకు నానా రకాల వ్యాధులు వస్తున్నాయి. తమకు నష్టపరిహారం చెల్లిస్తే... ప్రాణాలనైనా

కొరవ 7 పేజీలో


# శుభాకాంక్షలు!



శ్రమకు తగ్గ గుర్తింపు ఈనాటికి పొందిన మా మిత్రుడు

## ఉడతా వెంకట్రావు యాదవ్

నెలూరు జిల్లా కాంగ్రెస్ ఆరనైజింగ్ సెక్రటరీగా నియమితులైనందుకు ఎంతో సంతోషిస్తూ, రాబోయే కాలంలో కాంగ్రెస్‌కు మరింత సేవ చేసి ఇంకా ఉన్నతిని పొందాలని ఆకాంక్షిస్తున్నాము.

| | |
|---|---|
| రాచూరు లక్ష్మయ్య యాదవ్<br>జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజింగ్ సెక్రటరి | పులి పుల్లయ్య యాదవ్<br>బుజబుజనెల్లూరు |
| గుమ్మడి శీనయ్య యాదవ్<br>చెముడుగుంట | రవి యాదవ్<br>బురాన్‌పూర్ |
| నిక్కుదల గిరికుమార్ యాదవ్<br>నెల్లూరు | కుంకాల శ్రీనివాసులు<br>వేటూరు |
| దాసరి వెంకటేశ్వర్లు<br>నెల్లూరు | ఈదల భాస్కర్<br>మహిమలూరు |
| చెముకుల యానాదయ్య<br>వింజమూరు | వేమూరు వేణుయాదవ్<br>నెల్లూరు |
| మేకల రాజశేఖర యాదవ్<br>నెల్లూరు | నూనె మల్లికార్జున యాదవ్<br>నెల్లూరు |
| యం. హజరతయ్య, అనంతసాగరం | |

# నెల్లూరు ముచ్చట్లు

**విశ్లేషకుడు**

## జిల్లా అధ్యక్షుడికి సిజేరియన్ ప్రసవం

ఆరు నెలలకు పైగా నానేసి, నానేసి 107 మందితో కొండవీటి చాంతాడంతటి జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ జాబితాను ప్రసవించారు డిసిసి అధ్యక్షుడు సివి. శేషారెడ్డి. అది సుఖ ప్రసవం కూడా కాదు - సిజేరియన్ కేసు. కౌరవ సంతానమంత సంఖ్యలో కార్యవర్గం ఏర్పరిచినా - ఇంకా అలకలు, అసంతృప్తులు తప్పడం లేదు; పురుటి నొప్పులు తగ్గడం లేదు. ఈ కార్యవర్గ సభ్యులందరూ సమావేశానికి హాజరైతే - ఇందిరా భవన్ పట్టదు.

8 మంది ఉపాధ్యక్షులు - పిల్లి పుల్లారెడ్డి (వెంకటగిరి) తాళ్లూరు రమణయ్య నాయుడు (దగదర్తి) వేమారెడ్డి జానకి రామిరెడ్డి (కోవూరు) పొదమేకల పుల్లయ్య యాదవ్ (బుజబుజనెల్లూరు) ఎరటపల్లి జానకిరామిరెడ్డి (వరగలి) అంబటి రామచంద్రారెడ్డి (సూళ్లూరుపేట) కె. శివరామనాయుడు (నందవరం) దొనకోటి నరసారావు (నెల్లూరు)

ఒక కోశాధికారి - సామంతు సుబ్బారెడ్డి. 8 మంది ప్రధాన కార్యదర్శులు - కొరిసపాటి గోపాలరెడ్డి (బిట్రగుంట) ఆవుల పట్టాభిరామయ్య (వెంకటగిరి) ఎల్లసిరి గోపాలరెడ్డి (గూడూరు) డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య (ఆత్మకూరు) వేణుంబాక వెంకట శేషారెడ్డి (తాళ్లపూడి) గ్రంధి యానాదిశెట్టి (కావలి) షేక్ షబ్బీర్ (ఉదయగిరి) అల్లం చంద్రమోహనరావు (వెంకటగిరి); కార్యదర్శులు - చెన్నారెడ్డి సరోజనమ్మ ( నెల్లూరు) గోను రాఘవరెడ్డి (పొదలకూరు) కొండేటి రఘురామిరెడ్డి ( నెల్లూరు) ఈదూరు భాస్కరయ్య (పొట్లపూడి) చీదెళ్ల వెంకటేశ్వర్లు (నెల్లూరు) పి. చెంచల బాబు యాదవ్ (ఉదయగిరి) వంటేరు జయచంద్రారెడ్డి (జలదంకి) నల్లపరెడ్డి జగన్మోహనరెడ్డి (కోట).

సహాయ కార్యదర్శులు - మన్నారపు రవికుమార్ (సైదాపురం) శివరామానాయుడు (ఆత్మకూరు) పసుపులేటి వెంకటేశ్వర్లు (నెల్లూరు) పి. సాలమన్ (నెల్లూరు) గుంటూరు రామకృష్ణ ప్రసాద్ (కోవూరు) వెట వెంకట శేఖర్ (పూటుకూరు) పిడతల ఓబులేసు (ఉదయగిరి) వేమిరెడ్డి హంసకుమార్‌రెడ్డి ( నెల్లూరు రూరల్); ఆర్గనైజింగ్ కార్యదర్శులు - ఉడతా వెంకట్రావు, కుందన్‌లాల్ మోహన్ లాల్, కలవకూరు విజయశేఖరరెడ్డి, సిహెచ్. హరిబాబు యాదవ్, సన్నపురెడ్డి పెంచలురెడ్డి, ఎ. కోటారెడ్డి, షేక్ మునాఫ్ అహమ్మద్, రాళ్లపల్లి సుబ్బలక్ష్మి - అందరూ నెల్లూరే; పలగాటి చంద్రశేఖరరెడ్డి (కోట) శ్రీరామమూర్తి (సంగం) షేక్ జిలానీబాషా (గూడూరు) వెందోటి రమణారెడ్డి (అయుంపు) షేక్ వీసస్ బాషా (కోట) ఆరోగ్యస్వామి (తడ)

వీరుగాక 17 మంది కార్యవర్గ సభ్యులు, 43 మంది ఆహ్వానితులు వున్నారు. కులాల వర్గీకరణ విషయంలో చాలా జాగ్రత్త పడ్డారు సివి. శేషారెడ్డి. మొత్తం 107 మందిలో రెడ్ల సంఖ్య కేవలం 34; కమ్మవారు ఐదుగురు; బిసిలు 29 మంది; మైనారిటీలు, హరిజనులు, గిరిజనులు, బ్రాహ్మణులు తదితరు లందరికీ సముచిత స్థానం చూపించేందుకు నానా తంటాలు పడ్డారు.

అంతా బాగానే వుంది కానీ, ఆనం సోదరులతోనే పేచీ వచ్చింది. టౌన్‌కు సంబంధించి కార్యవర్గంలో సింహభాగం వివేకానంద రెడ్డికి దక్కినా - వారి పదవులు వద్దనే వద్దని గిల్లికజ్జా పెట్టుకొంటున్నారు. మునిసిపల్ కౌన్సిలర్ల దగ్గర నోరు, మనసు చంపుకొని, అవమానాలు భరిస్తూ, అణిగిమణిగి వుండి వుండి విసుగెత్తిందేమో - ఒక్కసారి అకోరతంతా తీర్చుకొంటూ ఫ్రీగా నోరు విప్పేశారు - సివి శేషారెడ్డి పైన, కెవి సుబ్బారెడ్డికి కోటా ఇవ్వడం వివేకాకు కష్టం. టౌన్ నా సామ్రాజ్యం కదా అన్నది వాదన. అగ్రజుడి వెంటనే అనుజుడు అన్నట్లు ఆనం రామనారాయణ రెడ్డి కూడా అసంతృప్తి ప్రకటించారు. అయితే అన్నది మాటల తూటల పోటు అయితే - తమ్ముడిది సుతి మెత్తటి లేఖా చివాట్లు. అంత చేసి కెవి

( కొరవ 6ఎ పేజీలో)


**పాలిటెక్నిక్ '98 లాంగ్‌టర్మ్**

క్లాసులు ప్రారంభం: 10.11.97

కలదు, పోస్టల్ మరియు రెగ్యులర్ కోచింగ్ కలదు

Estd 1989

**సిద్ధార్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి**

నెల్లూరు - 1



**తొలివార్షికోత్సవ శుభతరుణంలో అందరికీ శుభాభివందనాలు!**

అధునాతన ఫ్యాషన్‌లను సింహపురీయులకు పరిచయం చేయడానికి ఫ్యాషన్ ప్రదర్శన నిర్వహించబోతున్నాము అందరికీ ఇదే మా ఆహ్వానం

బెంగుళూరుకు చెందిన ఎఎల్‌టి ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో అతి గొప్ప ఫ్యాషన్ షో

నవంబరు 30 తేది సాయంత్రం 6 గంటలకు కస్తూరిబా కళాక్షేత్రంలో జరుపుతున్నాం. మీ రాకే మా ఆనందం.

తొలి సంవత్సరంలో మాకు సహకరించిన ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు అందరికీ మా కృతజ్ఞతాభి వందనాలు

**ఎస్ వి రెడ్డి ఫ్యాషన్ కేర్**

నెల్లూరు - 524001

**కాంగ్రెస్ సేవకుడిగా గుర్తించినందుకు ధన్యవాదాలు!**



భరత మాత స్వర్ణ జయంతి జరుపుకొంటున్న సంతోష సమయంలో కాంగ్రెస్ మరింత ప్రజాసాన్నిహిత్యం సాధించనున్న సంబర తరుణంలో నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నన్ను నియమించి కాంగ్రెస్ పార్టీకి సేవచేసే అవకాశం నాకు కల్పించిన

ప్రజానేత, జనప్రియుడు, కాంగ్రెస్ రక్షకుడు

**శ్రీ నేదురుమల్లి జనార్ధనరెడ్డి గారికి**

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు
**శ్రీ సివి శేషారెడ్డి గారికి**

మునిసిపల్ ఛైర్మన్
**శ్రీ ఆనం వివేకానందరెడ్డి గారికి**





నన్నెంతో ప్రోత్సహించిన కాంగ్రెస్ కార్యకర్తలకు, మిత్రులకు, అభిమానులకు నా హృదయపూర్వక ధన్యవాదాలు.

ఈ అవకాశాం, కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి కృషిచేసే వరంగా భావించి, నా శక్తి వంచన లేకుండా శ్రమిస్తానని మనవి చేసుకొంటున్నాను.

**కుందన్‌లాల్ మోహన్‌లాల్**

ఆర్గనైజింగ్ కార్యదర్శి
నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ
చిన్నబజారు - నెల్లూరు



## జైలు

మొదటిపేజీ కొరవ

జైలులో కేవలం నాలుగు బావులున్నాయి. వాటిలో రెండు ఈ లెట్రిన్ల సమీపంలో వున్నాయి. వాటి నుంచి వచ్చే మురుగంతా బావిలో చేరడం వల్ల ఆ నీరు కలుషితమై పోయి వుంది. దాన్నే ఖైదీల వంటకు, త్రాగడానికి, స్నానానికి వాడుతున్నారు. ఇంక రోగాలు రాకుండా ఎట్లా వుంటాయి?

ఆహారం మరొక దుర్మార్గం. ఖైదీలకు ఆహార పదార్థాలు సరఫరా చేసే కంట్రాక్టర్ నుంచి జైలరు, ఇతర సిబ్బంది ఎంతెంత లంచాలు తింటున్నారో మనకు తెలియదు కాని - అతను పుచ్చిపోయిన కూరగాయలు, కుళ్లిన మాంసం, చేపలు తెచ్చిపెడ్తున్నా అభ్యంతరం చెప్పకుండా తీసుకొంటున్నారట. ఆ తిండి పందులూ తినలేవు. మార్కెట్‌లో మిగిలిపోయి, వాసన పట్టిన మాంసం ఖైదీలకు వండి పెడితే - వారి ఆరోగ్యం ఎట్లా బాగు పడుతుంది? ఒక్కొక్కసారి అన్నంలో పురుగులు లుకలుక లాడం చూసి చాలా మంది ఖైదీలు పస్తు వుంటున్నారట. ఆకలికి ఓర్వలేని వారు దాన్ని తినగానే ఇట్లా ఆస్పత్రి పాలౌతున్నారు.

ఆ ఆస్పత్రిలో చికిత్స మరొక ప్రత్యక్ష నరకం. జైలు డాక్టరు ఖైదీలను ఎప్పుడూ మనుషులుగా చూసి ఎరుగడట. ఖైదీకి దగ్గు వచ్చినా, జ్వరం వచ్చినా, ఆయాసం వచ్చినా, నోటి వెంట రక్తం పడినా, గుండెపోటు వచ్చినా అతను చేసే వైద్యం ఒకటే; నొప్పి తగ్గడానికి ప్యారసెటమాల్, ఖైదీని సంతృప్తి పరచడానికి అలెర్జీకి ఇచ్చే అవిల్ మాత్రలు మాత్రమే ఇస్తాడట. ఈ వైద్యం ఎంత ఘోరమైన దంటే - మొన్న చనిపోయిన కె. శ్రీరాములు అనే ఇరవై రెండేళ్ల యువ ఖైదీ శవం పోస్ట్ మార్టం చేస్తే - అతడికి చాలా ముదిరిపోయిన దశలో క్యాన్సర్ వ్యాధి వున్నట్లు తేలింది. కాని జైలు డాక్టర్ ఏ దశలోనూ అతడికి క్యాన్సర్ వుందని గుర్తించ లేదు, చికిత్స చేయలేదు.

రాగి కొండయ్య, వెంకటేశ్వర్లు అనే మరిద్దరు ఖైదీలు కాళ్లు, చేతులు, ముఖం వాచి చనిపోయారు. వారికి గుండెపోటు వచ్చిందని జైలు డాక్టర్ చెప్పాడట. ఇద్దరూ పాతికేళ్లలోపు యువకులు. అంత తీవ్రమైన హృద్రోగం సాధ్యమా?

జైలులోనే కాదు - ఆస్పత్రిలోనూ ఖైదీలను చిత్రహింస పెడ్తున్నారు. పెద్దాస్పత్రిలో ఖైదీల కోసం కేటాయించినవి కేవలం నాలుగు పడకలు మాత్రమే! ఒకేసారి పదిమంది చికిత్సకు వెళ్లినా వాటిపైనే పడుకోవాలి. ఒక్కొక్క పడకకు ఇద్దరేసి రోగుల లెక్కన కేటాయించి, తతిమా వారిని ఆ పడకల క్రింద పంద బెడ్తున్నారట. మలమూత్రాల వాసనతో ఖైదీలకు లేని రోగాలు అంటుకుంటున్నాయి. వీరంటే డాక్టర్లకూ అలుసు. రోజు కొకసారి కూడా వచ్చి పరీక్ష చేయడం, మందు లివ్వడం జరగదు. జైలులో చావనైనా చస్తాం కాని, పెద్దాస్పత్రికి మమ్మల్ని పంపవద్దని వేడుకొంటున్నారు ఖైదీలు. దాన్ని బట్టి అర్థం చేసుకోవచ్చు పరిస్థితి ఎంత హీనంగా వుందో!

పరిస్థితి ఇంత తీవ్రంగా తయారైనా జైలర్‌లో కాని, సిబ్బందిలో కాని చలనమన్నది లేదు. ఖైదీల ప్రాణాలంటే వారికి పురుగులు, దోమలతో సమానంగా వున్నట్లుంది. వరసబెట్టి ఒక్కవారంలో ఐదుగురు చనిపోయినా జైలులో ఏ మార్పూ జరగలేదు. వారి అవినీతి, లంచాల కక్కుర్తి జైలు వాతావరణాన్ని విషతుల్యం చేసిందనడం నిజం. కమిషన్ తీసుకొని సరఫరా అయ్యే ఆహార పదార్థాలలో నాణ్యత పాటించడం మర్చిపోయారు. కుళ్లిన మాంసం తిన్పిస్తే, పురుగులతో నిండిన అన్నం ఖైదీ నోట్లో కుక్కితే జబ్బులు రావడంలో ఆశ్చర్యం ఏమి వుంది? ఖైదీలకు ఇవ్వవలసిన సబ్బు బిళ్లలు మాయం చేసేస్తున్నారు. ఫలితంగా వారికి స్నానం చాలా విలాస విషయం. దానితో చర్మవ్యాధులు వ్యాపిస్తున్నాయి. బావుల్లో క్లోరిన్ బిళ్లలు చల్లి వుంటే చాలు - అంటు వ్యాధులు నయమై వుండేవి. కాని లంచాల అమేధ్యం అప్పణంగా తినమరిగిన నీచులు వాటినీ దిగమ్రింగేశారు. మంచినీళ్ల సౌకర్యం కల్పించడానికి ఎమ్పీ శ్రీమతి పనబాక లక్ష్మి ఏడాది క్రితం నిధులిచ్చారు. కాని వాటిని ఖర్చు పెట్టలేదు, పని జరిపించనూ లేదు. జైలు ఆస్పత్రికి వచ్చే మందులనూ ఈ దగుల్బాజీ అధికారులు మాయం చేసేస్తున్నారు. దానితో అతిసార వ్యాధి సోకినా జెలూసిల్ మాత్ర ఇచ్చి సరిపెట్ట వలసి వస్తూంది. జైలులోకి వచ్చే ప్రతి వస్తువూ, ప్రతి పైసా నిధీ అధికారులు ఆరగించడంతో ఖైదీలకి దుర్గతి పడుతున్నది.

జైలులో ఇప్పుడున్న 545 మంది ఖైదీలలో సగం మంది ఏదో ఒక జబ్బుతో బాధ పడ్తున్నారు. క్షయ, ఆస్మా, కిడ్నీ, లివర్ వంటి వ్యాధులు



ఎక్కువగా వున్నాయి. కిడ్నీ వ్యాధి వున్నవారిలోనే కాళ్లు, చేతులు వాస్తున్నాయి. కలుషిత ఆహారం వల్లనే ఇది జరుగు తున్నదనడం నిజం.

కేవలం అవినీతితో, అత్యాశతో మానవత్వం మర్చిపోయి, ఖైదీలను శవాలుగా మారుస్తున్న ఈ అధికార రాబందులను ఏమి చేస్తే పాపం పోతుంది? కత్తితో పొడవకపోయినా, అంత కంటే దారుణమైన అవినీతి ఆయుధంతో ఖైదీలను చంపుతున్నారు వీరు. ఇవి చావులు కావు - హత్యలు. ప్రధాన హంతకుడు జైలరే. అతడ్నీ, అతడి సిబ్బందిని హత్యానేరం క్రింద ప్రాసిక్యూట్ చేయడం ధర్మం. ఈ చావుల వల్ల రేగిన అలజడికి కదలికవచ్చి జైలర్‌ను సస్పెండ్ చేసింది ప్రభుత్వం. కానీ అతడికది సరైన శిక్ష కాదు. అతడ్నీ అరెస్ట్ చేసి, అదే జైలులో అదే పరిస్థితులలో వుంచడమే. సరైన నిర్ణయమౌ తుంది.

వీరి అవినీతికి మరొక రుజువు - జైలు నుంచి ఖైదీల పరారీ! కొంచెం కాసులు కల్గిన ప్రతి ఖైదీకి తప్పించుకొని వెళ్లే దారి వీరే చూపిస్తున్నారట. డబ్బు కల్గిన ఖైదీలకు ఈ జైలులోనూ సర్వ సౌకర్యాలు ఏర్పడు తున్నాయి. ఇంటి నుంచి క్యారియర్‌లో భోజనం వస్తుంది; సిగరెట్లు, విస్కీ సీసాలు అందుతాయి; గంజాయి దొరుకుతుంది. జైలు సిబ్బందే ఒక్కొక్క పొట్లాం పంద రూపాయల లెక్కన గంజాయి అమ్ముతారట. లంచాలు చెల్లించిన ఖైదీలకు జైలులో ఏ లోపమూ రాదు. ఇంటి కంటే సుఖం దొరుకుతుంది. బంధువుల రాకపోకలు చాలా స్వేచ్ఛగా జరిపించు కోవచ్చు.

## జిల్లావార్తలు

ఐదవపేజీ కొరవ

కాపాడు కుంటామని గ్రామస్తులు కోరుతున్నారు.

### కొమ్మి లక్ష్మయ్యనాయుడు గొప్ప ఎమ్మెల్యే!

రాష్ట్రంలోని తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే లందరూ, ఆత్మకూరు ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడుని ఆదర్శంగా

( కొరవ 6వ పేజీలో)




రాజకీయ ప్రస్థానంలో
తొలిసోపానం అధిరోహించిన మిత్రమా –
ముందు ముందు నువ్వు వేసే ప్రతిఅడుగూ
నీ అభ్యున్నతికి లాంగ్‌జంప్ కావాలని
ఆకాంక్షిస్తున్నాం, అభినందిస్తున్నాం!

వెనుకబడిన తరగతుల నుంచి నాయకుడుగా
పైకెదుగుతున్న మా మిత్రుడు, యువ రాజకీయవాది
ఉత్సాహి, ఎంతో భవిష్యత్ వున్న కాంగ్రెస్ భక్తుడు

పసుపులేటి వెంకటేశ్వర్లు నాయుడు

మాధవయ్య అండ్ సన్స్ – ట్రంకురోడ్డు, నెల్లూరు

నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ సహాయ కార్యదర్శిగా
నియమితులైన శుభ సందర్భంలో

మా హార్దిక శుభాకాంక్షలు.

మా స్నేహితుడికి కాంగ్రెస్ కార్యకలాపాలలో పాల్గొనే
అవకాశం కల్పించిన జిల్లా కాంగ్రెస్ పెద్దలందరికీ మా
ధన్యవాదాలు

– ఫ్రెండ్స్ అండ్ వెల్‌విషర్స్

## జుహీకి పెళ్లయి పోయింది!

అందాలనటి జుహీ చావ్లాకు ఏడాది క్రితమే పెళ్లయ్యింది. కాని ఆ విషయం రహస్యంగా ఉంచింది. జుహీ భర్త జైమెహతా స్కాట్లండ్‌లో పెద్ద బిజినెస్ మాగ్నెట్. తల్లి చనిపోయి నప్పటి నుంచి ఆమెకు అండగా



నిలబడినాడట. ఒప్పుకొన్న సినిమాలు దెబ్బ తినకూడదని ఈ విషయాన్ని బయటకు చెప్పలేదట జుహీ. పెళ్లి రహస్యంగా ఉంచబట్టే 'ఎస్‌బాస్' వంటి హిట్ చిత్రంలో నటించ గలిగా నంటున్నది.

### 'అమ్మ'గా అశ్వనీ నాచప్ప

పరుగుల రాణి అశ్వనీ నాచప్ప ఐదారు తెలుగుచిత్రాల్లో నటించాక, ఒక హాకీ ప్లేయర్‌ను వివాహమాడారు. తరువాత విజయా బ్యాంక్‌లో డిప్యూటీ మేనేజర్‌గా ఉద్యోగం గూడా వచ్చింది. ఒక కుమార్తె కూడా కలిగింది.

## నాగార్జున అంటే ఎందుకంత ఇష్టం?

నగ్మా, టాబు, పూజాబాత్రా, మనీషా కొయిరాల, ఊర్మిళలలో ఎవరిని అడిగినా హీరోల్లో తమకు నాగార్జున అంటే ఎంతో ఇష్టమని చెబుతారు. ఇప్పుడా జాబితాలో మరో నటి కూడా చేరింది... ఆమె సిమ్రాన్. ఇటీవల పలు హిట్లు స్వంతం చేసుకొన్న సిమ్రాన్, నాగార్జున అంటే ఎందుకు ఇష్టపడు తుందబ్బా?

### హోటల్‌లో పనిచేసిన సంగీత దర్శకుడు

*'వినరా నాన్నా! కనరా చిన్నా!*
*పాముకు కోరలలో విషం...*
*మనిషికి నిలువెల్లా విషం...'*

అనే పాట 1958 ప్రాంతంలో రేడియోలో తరచూ వినిపించేది. ఈ పాటకు ట్యూన్ చేసింది కె.వి. మహదేవన్. ఏది నిజం చిత్రంలోని 'మామ మామా... మామ' పాటలో మహదేవన్ బాగా పాపులర్ అయ్యారు.



అక్కడ నుంచి తెలుగు... తమిళ సినిమాల్లో వేలాది పాటలకు సంగీత మిచ్చి పేరు గాంచారాయన. సినిమాల్లో నిలదొక్కు కోవాలన్న ప్రయత్నాల్లో మద్రాసులోని ఒక హోటల్‌లో పని కూడా చేశానని, మహదేవన్ అప్పుడప్పుడు చెబుతుంటారు.

### జానపద గెటప్‌లో సుమన్

అన్నమయ్య చిత్రంలో ఏమౌతుందోననిభయపడుతూనే హీరో సుమన్ వెంకటేశ్వర స్వామి పాత్రను పోషించారు. ఆయనను ప్రేక్షకులు చక్కగా రిసీవ్ చేసుకోవడంతో మరో చిత్రంలో శ్రీ కృష్ణ దేవరాయలుగా కనపడుతున్నారు. అయితే అది తెలుగు చిత్రం కాదు... కన్నడ చిత్రం. ఈ చిత్రంలో కన్నడ యువహీరో శివరాజ్ కుమార్ ఒక ముఖ్యపాత్ర పోషిస్తున్నాడని ఈ మధ్య కన్నడ చిత్రాల్లో బిజీ అయిన సుమన్ చెప్పారు.

## కృష్ణారెడ్డిని తెరపై చూడలేము!

దర్శకుడిగా ఒక మోస్తరు పేరు, ప్రఖ్యాతులను తెచ్చుకొన్న ఎస్వీ కృష్ణారెడ్డి, ఈ మధ్య హీరోగా 'ఉగాది' చిత్రంలో నటించి తనకున్న ఇమేజ్‌ను... డామేజ్ చేసుకొన్నారు. కృష్ణారెడ్డికి హీరోగా నటించాలన్న కోరిక ఎప్పటి నుంచో ప్రగాఢంగా ఉందట. హీరో అవ్వాలనే సినిమా రంగానికి వచ్చాడట. వేషాలివ్వమని దర్శకులు విశ్వనాథ్, దాసరి నారాయణరావు, క్రాంతికుమార్, జంధ్యాల చుట్టూ స్టిల్స్ పట్టుకొని తిరిగారట. వారంతా అవకాశాలు' ఇవ్వలేదు. బహుశా ఆ'కసి'తోనే 'ఉగాది' చిత్రాన్ని ప్రేక్షకులపై ప్రయోగం చేశారనాలి. ఉగాది నేర్పిన పాఠంతో కృష్ణారెడ్డి ఇక 'వెండితెర' వెనుక మాత్రం కనిపిస్తే బాగుంటుందేమో!

### పలుభాషల్లో నిర్మింపబడుతున్న 'పెళ్లి'

కోడి రామకృష్ణ దర్శకత్వంలో రూపొందిన 'పెళ్లి' చిత్రం ఈ మధ్య అనూహ్య విజయం సాధించింది. కన్నడంలో ఈ చిత్రాన్ని రూపొందించగా అక్కడా బ్రహ్మాండంగా ఆడుతూంది. దీంతో నటి శ్రీదేవి భర్త బోనీకపూర్ తమిళం, మలయాళం, బెంగాలి, ఒరియా భాషల్లో ఈ చిత్రాన్ని రీమేక్ చేసేందుకు హక్కులు కొన్నారు.

### దర్శకుడుగా శరత్‌బాబు

క్యారక్టర్ నటుడిగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకొన్న శరత్‌బాబు స్వీయ దర్శకత్వంలో తానే నిర్మాతగా మారి దర్శకత్వ బాధ్యతలు కూడా నిర్వహిస్తూ ఒక చిత్రాన్ని తీస్తున్నారు. 'సమాజంలో రోజురోజుకి మానవత్వ విలువలు ఏ విధంగా అణగ దొక్కబడు తున్నాయనేది' కథాంశం.

## చిట్టి చిట్కాలు!

### సువాసనిచ్చే ఐస్

ఒక పల్చటి గిన్నెలో నీళ్లుపోసి, అందులో రెండు చుక్కల సెంట్ కలిపి ఫ్రిజ్‌లో ఫ్రీజ్ చేయండి; తర్వాత ఆ ఐస్‌గడ్డను ఫ్యాన్‌గాలి తగిలేచోట వుంచితే గదంతా మంచి సువాసన వ్యాపిస్తుంది; ఎండాకాలంలో చాలా హాయి కల్పిస్తుంది.

### ఫ్రెష్ బఠానీలు

ఆకుపచ్చ రంగులో వుండే పచ్చి బఠానీలు కావలసి నప్పుడల్లా దొరకవు. అందువల్ల అవి దొరికే సీజన్‌లో కాయలతో సహాకొని, ఒక గుడ్డలో కట్టి, మరిగే నీళ్లలో ముంచండి; 3 నిముషాల తర్వాత బయటకు తీసి, వెంటనే ఐస్ నీళ్లలో ముంచి, మరొక 3 నిముషాలు వుంచండి! తర్వాత ఫ్యాన్ గాలికి ఆరబెట్టండి. నీళ్ల తేమ పూర్తిగా పోయిన తర్వాత ఒక గాలి దూరని సీసాలో లేదా సీలు చేసిన ప్లాస్టిక్ సంచిలో వుంచి, ఫ్రిజ్‌లో దాచుకొంటే ఎంత కాలమైనా ఫ్రెష్‌గా, పచ్చి బఠానీల ఫ్లేవర్ పోకుండా నిల్వ వుంటాయి.

### జయసుధ దర్శకురాలవు తూంది

250పైగా చిత్రాల్లో వివిధ పాత్రలు పోషించి ప్రేక్షకుల అభిమానాన్ని పొందిన సహజనటి జయసుధ - దర్శకురాలిగా మారుతున్నారు. 98 జనవరిలో ఈ చిత్రం ప్రారంభమవు తుందని, ఇది వరలోనే నిర్మాతగా మారి పలు చిత్రాలు నిర్మించిన జయసుధ చెప్పారు.


## శ్రద్ధాంజలి



మంచి మనిషి, మృదుభాషి, శాంత స్వభావి,
దయార్ద్ర హృదయుడు, నిగర్వి, దానశీలి అయిన

# మాగుంట బాలకృష్ణారెడ్డి గారు

6.11.1997 తేది గురువారం పరమపదించారు.

అశ్రునయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి పవిత్రాత్మకు
శాంతి కలుగజేయాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

భార్య – మాగుంట సరోజనమ్మ

| | |
|---|---|
| కుమారులు – కోడళ్లు | కుమార్తె – అల్లుడు |
| రఘురామ్‌రెడ్డి – ప్రమీల | అత్తివరపు రాజ్యలక్ష్మి – రంగనాథరెడ్డి |
| సురేంద్ర రెడ్డి – ఇందిర | మరియు మనుమలు, మనుమరాళ్లు |

**ఉత్తరక్రియలు: 19.11.1997 తేది నిలుపు; 20.11.1997 పెద్దకర్మ**

గూడూరు, నెహ్రూనగర్‌లోని మా స్వగృహమున జరుగును.
బంధుమిత్రులకు తెలుపడమైనది

# శ్రద్ధాంజలి

జననం
8.6.1934



మరణం
7.11.1997

## మారంరెడ్డి రామరాఘవరెడ్డి గారు

(డైరెక్టర్, సవేరా హోటల్స్ లిమిటెడ్ – మద్రాసు)

7.11.1997 శుక్రవారం పరమపదించారు.

వారు లేనిలోటు మాకు ఎవ్వరూ తీర్చలేనిది. వారి ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

భార్య – మారంరెడ్డి సులోచనమ్మ

సోదరులు

అల్లారెడ్డి వెంకటకృష్ణారెడ్డి – సుదర్శనమ్మ

అల్లారెడ్డి శ్యామసుందర్ రెడ్డి – జయలక్ష్మమ్మ

డాక్టర్ మారంరెడ్డి చంద్రమోహన రెడ్డి – సుజాతమ్మ

చెల్లెలు – బావ

డాక్టర్ డి. ఇందిరాదేవి – గోపాలకృష్ణారెడ్డి

కుమార్తె – అల్లుడు

ఎస్. రమాదేవి – ఎస్.వి. మహీధర్ రెడ్డి

కుమారులు – కోడళ్లు

శివకుమార్ రెడ్డి – షీలా

నరేంద్రకుమార్ రెడ్డి – ప్రజ్వల

మనుమడు – మనుమరాళ్లు

ఎం. విశ్వ అవినాష్

ఎం. పూజిత, ఎం. సంజన

### ఉత్తరక్రియలు

| | | |
|---|---|---|
| 19.11.1997 తేది | బుధవారం | శిలాప్రతిష్ఠ |
| 20.11.1997 తేది | గురువారం | శిలోద్వాసన |

నెం.37, ఎ.బి.యం. అవెన్యూ, మద్రాసు - 600 028లోని మా స్వగృహమున జరుగును.

బంధుమిత్రులు తెలియగోరుతాము.